18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 26 అక్టోబర్ 2024 | పేజీలు 9

# శివారు ప్రాంతాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

### మున్సిపల్ కమిషనర్ మౌర్యను కోరిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పరిసర ప్రాంతాలలో అభివృద్ధికి సహకారం అందించాలని చంద్రగిరిఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్యను ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాభినందనలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై కమిషనర్‌తో మాట్లాడారు. తిరుపతి నగర శివారు ప్రాంతాలలో పారిశుద్ధ్యన్ని మెరుగు పరచాలని కోరారు. ముఖ్యంగా మురికి వాడలలో మౌలిక వసతుల కల్పనకు ఉదారంగా నిధులు కేటాయించాలని తెలిపారు. సిమెంట్ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి ప్రధాన నగరం నుంచి మురుగునీరు శివారు ప్రాంతంలోకి ప్రవహిస్తున్నదని అలాంటి వాటిని పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని సమస్యలను విన్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య పరిశీలించి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నానికి హామీ ఇచ్చారు.



## పేదల రక్తాన్ని జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్న

# ప్రైవేట్ ఫైనాన్స్‌లు

- ఇన్ఫినిటీ ఫైనాన్స్ సొల్యూషన్ రుణ గ్రహీతలకు నోటీసులు
- ఇంటి ప్రహరీ గోడలకు హెచ్చరిక బోర్డులు
- లబో దిబోమంటూ పోలీసుల్ని ఆశ్రయిస్తున్న బాధితులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో లోన్లు ఇస్తామంటూ అనేక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. లోన్లు తీసుకుంటే తమ అవసరాలు తీరుతాయని, అభివృద్ధి చెందుతామని భావించి అనేకమంది తమ ఇంటిని, పొలాలని వివిధ కంపెనీలకు తాకట్టు పెట్టి రుణాలు తీసుకుంటున్నారు. అనేక అగ్రిమెంట్ల మీద సంతకాలు పెట్టి వాళ్ల విలువైన ఆస్తులు వారికి తాకట్టు పెట్టి రుణాల పొందుతున్నారు. జరిగిన మోసం తెలుసుకునేటప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. దీంతో బాధితులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సి వస్తుంది. చదువు సంధ్యా లేని అనేక మంది అమాయకులు ప్రవేట్ రుణ కంపెనీలు బారిన పడి ఆత్మ హత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే సెల్ ఫోన్ లో అప్పటికప్పుడు రుణాలు ఇస్తామంటూ రుణాలు తీసుకుని అనేక కుటుంబాలు బలైపోయిన సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం నగిరి వీధిలో ఇన్ఫినిటీ ఫైనాన్స్ సొల్యూషన్. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో మూడు సంవత్సరాలు కిందట ఏర్పాటు చేశారు. 2021లో ఏర్పాటుచేసిన ఈ కంపెనీ బొంబాయి, కలకత్తా, ఢిల్లీ ప్రధాన కార్యాలయాలతో పాటు దేశవ్యాప్తంగా బ్రాంచీలు ఏర్పాటయ్యాయి. తిరుపతి ప్రధాన కేంద్రంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఓ బ్రాంచ్‌ని

మిగతా 2లో

# రూ. 2245కోట్లతో అమరావతికి రైల్వేలైన్‌కు కేంద్ర కేబినెట్ అనుమతి

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని శుక్రవారం వేకువజాము స్వామివారికి నిర్వహించే అభిషేకం సేవలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ ఆగమ శాస్త్రం అనుసారం శ్రీవారి ఆలయంలో కైంకర్యాలు సాగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం రూ.2245 కోట్లతో అమరావతికి రైల్వే లైన్ చేసేందుకు కేంద్ర కాబినెట్ అనుమతి పొందింది. అమరావతికి రూ.1500 కోట్లు, పోలవరంకు రూ.1220 కోట్లు మంజూరు చేయించుకున్నామని, అన్ని సమస్యల పరిష్కారం దిశగా కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. విజయవాడలో డ్రోన్ సమ్మిట్ చాలా అద్భుతంగా నిర్వహించాం. రాష్ట్రం అభివృద్ధి చెందాలి ఆ అభివృద్ధి వల్ల రాష్ట్రంలోని యువతీ యువకులకు ఉద్యోగాలు రావాలి ఇదే మా ప్రథమ అజెండా అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# సిలికా, క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేసి తరలిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో సిలికా, క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేసి తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని, మైనింగ్ ప్రక్రియను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పక్కాగా పర్య వేక్షించాలని మైనింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు మైనింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సిలికా, క్వార్ట్జ్ మైనింగ్‌పై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సిలికా, క్వార్ట్జ్ మైనింగ్ నిర్వహణ పక్కాగా ఉండాలని ఎలాంటి అక్రమాలకు తావు ఉండరాదన్నారు. సిలికా, క్వార్ట్జ్ మైనింగ్ మినరల్ డీలర్ లైసెన్స్ ప్రాంతాలలో ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉండాలని, సిలికా తరలించే వాహనాలకు జిపిఎస్‌ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఎండిఎల్ ఏరియాను జియో ఫెన్సింగ్ ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో సిలికా క్వాడ్జ్ తదితర ఖనిజాలు అక్ర మంగా తరలి వెళ్లరాదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవ కల గుర్తింపు నేప థ్యంలో గత జూన్ నెల నుండి ఆన్లైన్ మినరల్ ఈ – పర్మిట్ సిస్టం (ఓఎంపిఈఎస్)ను రాష్ట్ర గనుల శాఖ బ్లాక్ చేయడం జరిగిందని, జిల్లాలో 80 సిలికా లీజులు ఉన్నాయని 15 క్వార్ట్జ్, అసోసియే టివ్ మినరల్స్ లీజులు



మిగతా 2లో

# గ్రీవెన్స్ ద్వారా అందిన ప్రతి అర్జీని ఆడిట్ చేస్తాం

### అర్జీల రీ ఓపెన్‌కు తావు లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలి
### నిర్దేశిత కాలం లోపు సమస్యలకు పరిష్కారం చూపాలి
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లాకలెక్టర్ కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమ అనంతరం జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, కడప్రాజెక్టు అధికారి వికాస్ మర్మత్‌లతో కలసి కుప్పం నియోజకవర్గ అధికారులతో పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కుప్పంలో గతంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీ లలో ఇంకా కొన్ని పరిష్కారం కాలేదని, అర్జీల పరిష్కారానికి అధికారులకు సమయం ఇవ్వడం జరుగుతుందని, నిర్దేశిత కాల సమయం లోపు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కాం౯ంలో భాగంగా ఎంక్వయిరీ, సర్వే, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని, అవసరమైతే ఉన్నతాధి కారికి బదలాయించడం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రతిఅర్జీని ఆడిట్ చేస్తామన్నారు. అర్జీదారులలో కొంత మందికి నేరుగా ఫోన్‌చేసి సమస్యల పరిష్కారంపై ప్రజాస్పందన తెలుసుకుంటామన్నారు. గ్రామ సచివాలయాలలో సిబ్బంది హాజరును ఎంపీడీఓలు పర్యవేక్షించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలతో వచ్చే ప్రతి అర్జీదారుని సమస్యను సావధానంగా విని పరిష్కరించడానికి వీలుపడే వాటికి సత్వర పరిష్కారంచూపాలని, పరిష్కరించబడని సమస్యలకు సంబంధించి వివరాలను అర్జీదారునికి పూర్తిగా తెలియజే యాలన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించే అంశాలను జిల్లా సచివాలయాలకు పంపినట్లైతే పరిశీలించడం జరుగుతుందన్నారు. అర్జీల రీఓపెన్‌కు తావు లేకుండా నాణ్య మైన పరిష్కారం చూపాలన్నారు. రీసర్వే, ఫ్రీ హోల్డ్ వెరిఫికేషన్, మ్యూటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు హౌసింగ్ పీడీ పద్మనాభం, వివిధ సంబంధిత శాఖల నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## సిలికా, క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేసి తరలిస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయని కలెక్టర్‌కు అధి కారులు వివరించారు. ఈ నేపథ్యంలో నాలుగు బృందాలు ఏర్పా టు చేసి తనిఖీలు చేపట్టి నివేది కల ఆధారంగా ప్రధాన కార్యాలయం వారు మూడు కేటగిరీలుగా మేజర్, మైనర్, నోవయోలేషన్ అనే మూడు క్యాటగిరిలుగా విభజించారని తెలుపుతూ అందులో మైనర్ వయోలేషన్ వాటికి పెనాల్టీ విధించి పునరుద్ధరణ చేయడం జరుగుతుందని, అలాగే ఎలాంటి అక్రమాలు లేనటువంటి వాటి లీజులు రిలీజ్ చేయడం కేస్ బై కేస్ చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే జిల్లాలో 399 మినరల్ డీలర్ లైసెన్స్ ఏరియాలో ఉన్నాయని వారు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, గూడూరు డివిజనల్ గనుల శాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జాతి సంపదలో పశుసంపద పాత్ర కీలకం: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతి సంపదలో పశుసంపద పాత్ర కీలకమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. 21వ అఖిలభారత పశుగణననుకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆయన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. పశు సంపద వ్యవసాయ రంగానికి అత్యంత ముఖ్యమని, పశుగణన వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పశుసంపద పాత్రను నిర్ధరించవచ్చని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు పశుగణన దోహదపడుతుందని చెప్పారు. పడుగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్లు శ్రీకాంత్ కుమార్, డాక్టర్ నాగ శిల్పా, డాక్టర్ మౌనిక, ఎన్యూమరెటర్స్ స్వరాజ్, బాలాజీ పాల్గొన్నారు.



## రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని ఆభాక పంచాయితీ. కొమ్మినేనిపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ మండల కార్య దర్శి పాకం వెంకటసుబ్బయ్య ఆధుర్యంలో రీ 'సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట తహసిల్దార్ నరసింహాలు. పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భూ సమస్యల పరిస్కారం రీ సర్వేతో రైతుల యొక్క సమస్యలు పరస్కారం అవుతాయన్నారు. ఈ యొక్క సర్వేలో ఎవరి భూములు ఎంత అన్నది తెలుస్తుంది. కనుక రైతులు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా వెంకట సుబ్బయ్య ' మా గ్రామంలో ఉన్న క్రైస్తవులకు 'సమాదుల తోటకు స్థలం కేటాయించాలని ' తహసిల్దారుని కోరడం జరిగింది. దీనికి స్పందించిన తహసిల్దార్ జిల్లా స్థాయి అధికారులకు పంపి మీకు న్యాయం జరిగేలా చూస్తాను అని చెప్పడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలతో న్యాయవాదుల నిరసన

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణం కోర్టులో సీనియర్ న్యాయవాది కె.దర్శప్రసాద్‌పై సూళ్లూరుపేట ఎసై బ్రహ్మనాయుడు అసభ్య పదజాలంతో ప్రవర్తించిన ఎసై తీరును నిరసిస్తూ 5వ రోజు కోర్టు ఆవరణంలో నల్ల బ్యాడ్జీలతో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయ వాదులకు న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు అడిషనల్ ఎస్పీ ని కలిసి జరిగిన సంఘటనపై తెలియ చేయటం జరిగిందని అన్నారు. మాకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మా సమస్యకు పరిష్కారం దశలో ఎసై' ఇద్దరు కానిస్టేబుల్స్ పై ప్రవేటు కేసు వేసిందుకు సిద్దంగా ఉన్నామన్నారు.



## జనసేన నాయకుల ఆర్థిక సాయం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కేఎంపురం పంచాయితీ, గొల్ల కండ్రిగ గ్రామం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చంద్రయ్య పుత్తూరు, పరమేశ్వరమంగళం అమ్మాగౌరీ హాస్పిటల్‌లో పరామర్శించి. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బుతుపూర్ణ రాజు, కార్వేటినగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్ర వమౌళి, వెదురుకుప్పం మండల కార్యదర్శి అనిల్, నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల రక్తాన్ని జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్‌లు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. సుమారు 20 మంది పైన ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ ఉంటారు. శ్రీకాళహస్తి పట్టణం. శ్రీకాళహస్తి మండలం. వెంకటగిరి, రేణిగుంట, ఏర్పేడు, నాయుడుపేట. సులూరుపేట. తొట్టంబేడు. బుచ్చినాయుడు కండ్రిగ. వరదయ్యపాలెం. సత్యవేడు. నాగలాపురం. పిచ్చాటూరుతో పాటు వివిధ మండలాలుకు చెందిన సుమారు 500 మంది పైన రుణాలు తీసుకొన్నారు. ఒక ఏడాదికి సుమారు 40కోట్ల లావా దేవీలు జరుగుతూ ఉంటాయి. లోన్లు ఇచ్చేటప్పుడు కార్పొరేట్. కంపెనీస్ యాక్ట్ 1956 ప్రకారం వీరికి రుణాలు ఇస్తారు. రుణాలు పొందే వారి వద్ద నుంచి సంస్థ నిబంధనలు మేరకు సంతకాలు చేయించిన పలు డాక్యుమెంట్లను. పలు ఖాళీ చెక్కులు తీసుకుంటారు. అనంతరం చెక్కు బౌన్స్ అయిందంటూ లీగల్ నోటీసులు పంపుతారు. కేసులు వేసి కోర్టు ద్వారా కోర్టు ఆదేశాలు మేరకు ఆస్తుల్ని జప్తు చేసే పరిస్థితి ఉండదు. పెయింటింగ్‌తో హెచ్చరిక బోర్డులు వేసి సంస్థ పేరుతో ఆస్తులు స్వాధీనం చేసుకుంటారు. వీరి వద్ద రుణాలు పొందిన వారు వీరు చేసే మోసాలు తెలియక బలి కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇచ్చేది గోరంత వసూలు చేసేది కొండంత అని బాధితులు వాపోతున్నారు. ఈఎంఐగా జనరేట్ చేయకనే ఫ్రీ ఇన్స్టాల్మెంట్ లోన్ పేరుతో చెల్లించిన సొమ్మంతా వడ్డీకే జమ చేస్తారు. అసలు ఉంటుంది. సహజంగా చెల్లించిన సొమ్ము వడ్డీకి కొంత. మిగిలిన సొమ్ము అసలుకు జమ చేయాల్సి ఉంటుంది. దీనిని ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఎంత డబ్బు కట్టామో తెలుసుకోవాలంటే 875 రూపాయలు చెల్లించాలి. లోన్ క్లోజ్ చేయాలంటే 875 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. లోన్ తీసుకున్న వారిని భయ భ్రాంతులకు గురిచేస్తారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులతో వసూళ్ల దందా దాడులకు పాల్పడుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులకి మామూళ్లు ఇస్తుంటాం. అధికారులు అండదండలు మాకు పుష్కలంగా ఉన్నాయి. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ ఫైనాన్స్ కంపెనీలకు రుణ యాప్ ఉంటుంది అందులోనే ఈఎంఐలు కూడా చెల్లించవచ్చు.




డబ్బులు చెల్లించలేదని ఇంటి గోడకు హెచ్చరిక బోర్డు వేస్తున్న ప్రైవేట్ కంపెనీ అధికారులు

ఆన్లైన్ ట్రాన్సాక్షన్ కూడా ఉంటుంది. ఫిర్యాదులు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబరు. ఈమెయిల్ కూడా ఉంటుంది. అయినప్పటికీ ఇవి ఏమి ఉండవు. ఉన్నా పని చేయవు. వాళ్లు చెప్పిన సొమ్ము చెల్లించాల్సిందే. చెల్లించిన డబ్బుకు రసీదు ఇవ్వరు. డబ్బులు చెల్లించినప్పటికీ మీరు సక్రమంగా చెల్లించలేదంటూ రుణ గ్రహితులకు నోటీసులు ఇస్తారు. ఇంటి ప్రహరీ గోడలకు హెచ్చరిక బోర్డులు పెయింటింగ్ వేయిస్తారు. ఈ ఆస్తి మా సంస్థది దీని మీద ఎలాంటి లావాదేవీలు జరపరాదంటూ హెచ్చరిక జారీ చేస్తారు. ఆర్బీఐ మార్గ దర్శకాలు ప్రకారం రుణాలు ఇచ్చే టీవీఎస్ క్రెడిట్. బజాజ్. ఫైవ్ స్టార్. శ్రీరామ్ ఫైనాన్స్. కపిల్. మార్గదర్శి వంటి ప్రైవేటు సంస్థలు జిల్లా కోర్టులో దావాలు వేసి నగదు. ఆస్తిని న్యాయబద్ధంగా కోర్టులు సహాయంతో వసూలు చేసుకుంటూ ఉంటారు. అయితే ఇన్ఫినిటీ ఫైనాన్స్ సొల్యూషన్ సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంస్థ సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై పలువురు బాధితులు లబోదిబోమంటూ పోలీసుల్ని ఆశ్రయించాల్సి వస్తుంది. ఇప్పటికే పలువురు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా అందజేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు, పలువురు బాధితులు కోరుతున్నారు.



## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం తనిఖీకి

**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ స్కూల్స్‌లో డొక్కాసీతమ్మ మధ్యాహ్నం భోజనం కార్యక్రమానికి కోట ఎంఈఓ రావడం జరిగింది. స్కూల్స్ లో ఉన్న చిన్నపిల్లలను అంతా సవ్యంగా జరుగుతుందా జరగలేదని అడిగి తెలుసుకున్నారు డొక్కా సీతమ్మ గురించి స్కూల్స్‌లో ఉన్న చిన్న పిల్లలకు వివరించారు.

## పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కార్యాలయ వద్ద ఆయుధ పూజ శుక్రవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. స్టేషన్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిబ్బంది అందరికీ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హనుమంతప్ప కార్వేటినగర్ ఎస్ఐలు రాజ కుమార్, వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

**తెలుగుదేశం నేత రెడ్డివారి గురవారెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు నవంబరు 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకొని. గతంలో కంటే ఎక్కువగా ప్రతి రెండు కుటుంబాల్లో ఒక కుటుంబంలో సభ్యత్వ నమోదు ఉండే విధంగా పార్టీ శ్రేణులకు కృషి చేయాలని. గతంలో దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచనచేయని విధంగా యువనేత నారా లోకేష్ బాబు కార్యకర్తలు ప్రయోజనాలు కొరకు ఆలోచన చేసి వంద రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వంతో గతంలోనే కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి 2లక్షలు రూపాయలు ప్రమాద బీమా ఇచ్చి ఆ కుటుంబంలో భరోసా నింపే విధంగా వేలాది మంది కార్యకర్తలకు ప్రయోజనం చేకూరింది. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100రూపాయలుతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5లక్షలు, అంత్యక్రియలు ఖర్చు 10 వేలు వర్తిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలకు. అభిమానులకు. సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలంతా దృష్టి పెట్టి ఎక్కువ సంఖ్యలో నమోదు చేయించాల్సిందిగా కోరుతున్నామన్నారు అదేవిధంగా రాష్ట్రంలో నిజాయితీ నిబద్ధత పారదర్శవంతమైనటువంటి ప్రజాస్వామ్యతమైనటువంటి పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేటటువంటి ప్రభుత్వం తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం అని ప్రజలందరికీ తెలియపరచాలని కోరారు. టిడిపి సభ్యత్వంతో ప్రతీ కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు బిసి ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం. మండల శ్రీకాళహస్తి ఏర్పేడు బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి. మునయ్య. యూనిట్ ఇంచార్జ్ బత్తయి యాదవ్. మండల పార్టీ నాయకులు సదా శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన వారికి గువ్వలరమేష్ రెడ్డి అభినందనలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా అండర్ 17 బాల బాలికల కబడ్డీ జుట్టుకు ఎంపికైన క్రీడాకారులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా జట్ల ఎంపికకు చౌడేపల్లి వేదిక చేయడంలో గువ్వల రమేష్ రెడ్డి తన పూర్తి సహాయ సహకారాలు అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు కలిసి రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



## గుంతలు పూడిపించిన విశ్రాంత డీఎస్పీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్ మలుపు వద్ద ఉన్న గుంతలను డి.ఎస్.పి సుకుమార్ బాబు మానవతా దృక్పథంతో పూడిపించారు. ఎందరో వాహనచోదకులు ప్రతినిత్యం కిందపడి గాయాలు పాలవుతుండేవారు. సుకుమార్ బాబు చేసిన ఈ మంచి పనికి పట్టణంలోని చాలా మంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై సత్యనారాయణ, బాబు భరత్ భూషణ్ దేశాధి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలు రీత్యా హాస్పిటల్‌లో వైద్యఖర్చులకు శ్రీకాళహస్తి నియోజకవర్గం లో 12 మందికి నిరుపేదలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 11,60,402 రూపాయలు చెక్కులను పదిమందికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పశుగణనపై అవగాహన

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలంలో ఆమందూరు పంచాయతీలో అఖిలభారత పశు గణన ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి పశువులను నమోదు చేసే కార్యక్రమాన్ని సంబంధించిన బ్రోచర్ ఇంటింటికి స్టిక్కర్ వేయించే కార్యక్రమంలో వెటర్నరీ అధికారులతో కలిసి పాల్గొని దానికి సంబంధించిన కిట్టును స్థానిక సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్‌కు రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణయాదవ్, నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పార్లమెంటు ఎస్సీ అధికార ప్రతినిధి కేకే రమణ. మండల పార్టీ నాయకులు సదాశంకర్ నాయుడు. నవీన్. వెటర్నరీ డాక్టర్ శిల్పారెడ్డి, పల్లం వెటర్నరీ అసిస్టెంట్ రాధిక, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నాటుసారా స్థావరంపై దాడి...ఒకరు అరెస్ట్

**నగరి, మేజర్‌న్యూస్:** సత్రవాడ చెరువు పక్కన నాటు సారా తయారు చేస్తున్నారని రాబడిన సమాచారంమేరకు శుక్రవారం అక్కడికి వెళ్లి అక్కడ నాటుసారా తయారు చేస్తున్న చక్రవాడకు చెందిన కరివర్ధన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అక్కడ ఐదు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని 200 లీటర్ల సారాయి ఊటను ధ్వంసం చేయడం జరిగినది. ఇతన్ని రిమాండ్ కు తరలించగా గౌరవ ఇంచార్జ్ మెజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ విధించడం జరిగినది. నగరి ప్రజలు మత్తు మందులకు, నాటు సారాయికి బానిసలు కావద్దని, మత్తుమందు, గంజాయి, నాటుసారా వాడేవారు, అమ్మే వారి గురించి సమాచారం మాకు అందిస్తే మీ పేర్లు గోప్యంగా ఉంచి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని నగరి పోలీసులు విజ్ఞప్తి చేశారు.





## అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమ పోస్టర్‌ను డాక్టర్ పవన్ కుమార్, తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ఆవిష్కరిరించారు. ఆయన మాట్లాడుతూ ఈ అఖిల భారత పశుగణన కార్యక్రమం 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు జరుగుతుందని,మీ గ్రామాలకు వచ్చే ఎన్యూమరేటర్లకు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్ళు, పందులు, కుక్కలు తదితర జీవాల లెక్కలను తెలియజేయాలన్నారు. ఈ పశుగణన ఆధారంగానే నట్టల నివారణ మందులు, టీకాలు, సరఫరా చేయడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని, వాటి ఆధారంగా సరఫరా అవుతాయని, కావున రైతులు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని కోరడమైనది. అలాగే పశుగణన జరిగిన ప్రతి రైతు ఇంటికి పశుగణన జరిగినట్లు స్టిక్కర్లు కూడా అంటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ పారా వెటర్నటీ సిబ్బంది, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీయూలో ఘనంగా ప్రారంభమైన స్వర్ణోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, సమాచార శాస్త్ర విభాగం చేపట్టిన గ్రంథాలయ రెండు రోజుల స్వర్ణ ఉత్సవాలు శుక్రవారం సెనేట్‌హాలులో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వియు.ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు విచ్చేసి మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్ర విభాగం విద్యారంగానికి కావలసిన గ్రంథపాలకులను తయారుచేసి వారిని సమాచార వారదులుగా సమాజానికి అందిస్తున్నదన్నారు. గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు సాంప్రదాయ బోధన పద్ధతులే కాకుండా, నవీన కాలపరిస్థితులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్, డిజిటల్ టెక్నాలజీ వంటి అధునాతన విద్యా పద్ధతులలో విద్యార్థులకు బోధించాలని సూచించారు. ద్రవిడ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం.దొరస్వామి మాట్లాడుతూ తాను ఉపకులపతి స్థాయికి ఎదిగిన, తనకు గ్రంథాలయ, సమాచార శాస్త్ర విభాగం బోధించిన గురువులను ఎస్.వి.యు. గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగ శాఖను జీవితంలో మర్చిపోలేనని చెప్పారు. ఎస్వి యు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే సరస్వతి నిలయాలని, ఆ సరస్వతి నిలయాలను నిర్వహించేవారు గ్రంథపాలకులని, ఆ గ్రంథ పాలకులను తయారు చేసేది గ్రంథాలయ శాస్త్ర విభాగమని చెప్పారు. ఎస్. వి. యు. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. సుధారాణి మాట్లాడుతూ నిరంతర విద్యావిధానం విజయవంతం కావడానికి గ్రంథాలయ సేవలు ఎంతో అవసరం గ్రంథ పాలకుల సేవలు మర్చిపోలేనివని సెలవిచ్చారు. గ్రంథాలయ, సమాచార శాస్త్ర విభాగం వ్యవస్థాపకులు ఆచార్య ఆర్.శ్రీపతినాయుడు మాట్లాడుతూ 1974లో అలనాటి పబ్లిక్ లైబ్రరీ డైరెక్టర్ కె.రాఘవ రెడ్డి, అలనాటి వి.సి. జగన్నాథ రెడ్డి వారిని ఒప్పించి గ్రంథాలయ శాస్త్ర టీచింగ్ విభాగాన్ని నెలకొల్పినట్లు చెప్పారు. తన దగ్గర చదువుకున్న చాలామంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల్లో గ్రంథ పాలకులుగా ఉన్నత స్థితిలో ఉండడం తనకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ స్వర్ణోత్సవ సభలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగ పూర్వ ఆచార్యులు టి. రాజగోపాల్, వి.పుల్లారెడ్డి, కె.పద్మిని, ఆ శాఖ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రశాంత కుమారి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ స్వర్ణోత్సవ సమావేశంలో గ్రంథాలయ సమాచార శాఖ పూర్వ విద్యార్థులు డాక్టర్ రావి శారద, లింగుట్ల వెంకటేశ్వర్లు, కే.నారాయణ మూర్తి, వి.ఎస్.రమేష్ బాబు వందల సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పూర్వ ఆచార్యులు విద్యార్థులు గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగంలో తమకు ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను ఉత్సాహంగా పంచుకోవడం అందరిని ఆకట్టుకుంది. ఈ స్వర్ణోత్సవ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి గ్రంథాలయ సమాచార శాస్త్ర శాఖ విభాగ అధిపతి డాక్టర్ ఎం.ప్రశాంత కుమారితో పాటు ఆ శాఖలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్స్ డాక్టర్ సాధు రంగనాథం, డాక్టర్ బి.వీణా కుమారి, డాక్టర్ ఎం. కిషోర్ బాబు, డాక్టర్ ఏ.జే. మాధురి, డాక్టర్ సుధాకర్, గెస్ట్ ఫ్యాకల్టీ స్వర్ణలత, విద్యార్థిని విద్యార్థులు పరిశోధకులు కృషి చేశారు. అలాగే శనివారం ఈ సమావేశంలో అంశాలపై చర్చలు కొనసాగుతాయని తెలిపారు.




## స్థాయికి మించి విమర్శలు తగదు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామిక నేత, సీనియర్ టీడీపీ నేత, కొండేపాటి గంగా ప్రసాద్‌ను ఎన్డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి విమర్శించడం హేయమైన చర్య అని, వివాదాలకు దూరంగా ఉండే గంగా ప్రసాద్ పై సత్యనారాయణరెడ్డి తన స్థాయికి మించి విమర్శలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు మండిపడ్డారు. శుక్రవారం పెళ్లకూరులోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, చిల్లకూరులో ఎటువంటి ఆధారాలు లేని చెంచయ్య మృతిని టిడిపికి ఆపాదిస్తూ, తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు శవ రాజకీయాలు చేయడం సత్యనారాయణ రెడ్డి మానుకోవాలన్నారు.అజాతశత్రువుగా ఎంతో మందికి ఉపాధి కల్పించిన గంగాప్రసాద్‌పై చేసిన మాటలను సత్యనారాయణ రెడ్డి వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి మాటలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళి కృష్ణా రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు శిరశనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి, దువ్వూరు రాకేష్ రెడ్డి,నన్రావుల లోకేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## సెల్‌పోన్ దొంగలు అరెస్ట్

**నగరి, మేజర్‌న్యూస్:** రెండు రోజుల క్రితం తడుకు పేటలో ఒక ఇంట్లో అర్ధరాత్రి ప్రవేశించి రెండు సెల్‌ఫోన్లు దొంగతనం చేసిన తమిళనాడుకు చెందిన ముగ్గురు వ్యక్తులు వెట్రోవెల్ అనబడే వేలు (21), బాలచందర్ (21), విజయ్‌కుమార్ (24) అను వారిని తమిళనాడు సరిహద్దులో గల పొన్పాడి చెక్ పోస్టు వద్ద పట్టుకుని, అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి వారు దొంగిలించిన రెండు సెల్‌ఫోన్లు రికవరీ చేయబడినవి. శుక్రవారం ఇన్చార్జి మెజిస్ట్రేట్ వీరిని 15రోజుల రిమాండ్ విధించారు. అదేవిధంగా ఈనెల 1వ తేదీ తణుకు పేట జగనన్న కాలనీ వద్ద రాబరీ చేసి 2000 రూపాయలను నరేంద్రన్ అలియాస్ అజిత్ అరక్కోణం, హుస్సేన్ అరక్కోణం, రోహిత్ అరక్కోణం వీళ్ళు ముగ్గురు కూడా గంజాయి కోసం రోజుకుప్పం వచ్చి అక్కడ గంజాయి కొనడానికి డబ్బులు తక్కువ రోడ్డు పైన కనబడిన ఒక తమిళనాడుకు చెందిన జంటను కత్తితో బెదిరించి డబ్బులు రాబరీ చేయడమైనది వీరిని కూడా అరెస్టు చేసి వారిని రిమాండ్కు పంపడమైనది వీరందరికీ గౌరవ ఇన్చార్జి మెజిస్ట్రేట్ వారు 15రోజులు రిమాండ్ విధించడం జరిగినది. ప్రజలకు నగరి పోలీసు వారి విజ్ఞప్తి ఏమంటే వీలైనంతవరకు వాహన దారులు, ఇంటి యజమానులు వారి వారి వాహనాలను భద్రపరచుకోవడానికి జిపిఎస్ సిస్టం, డాష్‌బోర్డు కెమెరాలని వినియోగించాలని కోరుకుంటున్నాము. అదేవిధంగా ఇంటి రక్షణ కొరకు సీసీ కెమెరాలు మినిమం మూడు నాలుగు కెమెరాలు మీ ఇంటి చుట్టూ ఇంటి వరండాలో మీరు బిగించుకున్నట్లయితే మీకు మీ ఇంటికి రక్షణ ఉంటుంది వాటిని మీరు కంప్యూటర్లోనూ మీ సెల్‌ఫోన్‌లో కూడా ఎప్పటికప్పుడు ఇంటిదగ్గర ఏం జరుగుతుంది బయట ఎవరు తిరుగుతున్నారు అనే విషయం తెలుసుకోవడానికి వీలవుతుందని తెలియజేస్తున్నాము.




## 30న చౌడేపల్లి మండల సర్వసభ్య సమావేశం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

మండల సర్వసభ్య సమావేశం ఈనెల 30న ఉదయం పదిగంటల ముప్పై నిమిషాలకు మండల పరిషత్ సమావేశ హాలు నందు జరుగునని, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల పనితీరు, గత సమావేశం అజెండా, అందులో సాధించిన ప్రగతి, సమీక్షా సమావేశం ఉంటుందని, ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో గల ప్రతి డిపార్టుమెంటు ఖచ్చితంగా హాజరుకావాలని, అలాగే ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా హాజరై సమీక్షా సమావేశంలో పాల్గొనాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి తెలిపారు.

**CHANGE OF NAME**

I, GALI VENKATESWARLU, (Old Name) R/o, Galivari Palli, K V Palli, Chittoor DT AP. Have Changed My Name As GALI VENKATESWARA RAO (New Name), S/O GALI SREERAMULU.

# కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి టిడిపి రాష్ట్ర నేతలు ఘన స్వాగతం పలికారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం శుక్రవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్, బిజీ కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, కార్పొరేటర్ అన్నా అనిత, బడి సుధా యాదవ్, పాటకం వెంకటేష్, టిడిపి ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.



# 10 కోట్లకు చేరిన బీజేపీ సభ్యత్వం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** దేశంలో బిజెపి సాధారణ సభ్యత్వం 10 కోట్లు మార్కు దాటింది. బిజెపి జిల్లా కార్యాలయం శుక్రవారం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించిందన్నారు. జిల్లాలో మూడు లక్షల పైగా కార్యకర్తలు సభ్యత్వం నమోదు చేయించామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 20 వేలు పూర్తి చేసుకున్నామని, ఈ నెలాఖరులోపు 30 వేల సభ్యత్వం పూర్తి చేసి ప్రతి మండలంలో కనీసం 25 మంది క్రియాశీలక సభ్యులు అర్హత సాధించే దిశగా కలిసి కృషి చేయాలని తెలిపారు. తద్వారా పార్టీ కమిటీలను పటిష్టంగా నిర్మాణం చేసుకునే అవకాశం ఉంటుందని, పూర్తి సమయం పార్టీ విస్తరణ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ



సమావేశంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, నాయకులు డాక్టర్ నాయకులు శ్రీహరిరావు, వరప్రసాద్, నవీన్ కుమార్ రెడ్డి, సుబ్బు యాదవ్, ప్రభాకర్ నాయుడు, జీవన్ రాయల్, గవ్వల అశోక్, కరుణాకర్ రెడ్డి, సాయి ప్రసాద్, నవీన్ రాయల్ పాల్గొన్నారు.

# ప్రజలకు జీవితాంత రుణపడి ఉంటా - ఎమ్మెల్యే కురుగొండ్ల

డక్కిలి మేజర్‌న్యూస్: డక్కిలి వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని దేవుడు వెల్లంపల్లి, డి వడ్డిపల్లి, లింగసముద్రం గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థా పనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మూడోసారి వెంకటగిరి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన ప్రజ లను మరవలేనని చెప్పారు. అందుకే తాను ప్రజలతో మమేకం అవుతున్నట్లు వివరించారు. ఒక్కోసారి తనపై నాయకులకు భాదగా కూడా ఉంటుందని తెలిపారు. ఎందుకంటే కొన్ని గ్రామాల నుంచి పలు సమస్యలను ప్రజలు నేరుగా వివరించిన వెంటనే వాటిని పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తీరుస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి కూటమి పాలనలో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకుందన్నారు. ఎన్ని ఆర్థిక కష్టాలు ఉ ఉన్నా ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేది జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో జీతాలు సక్రమంగా రాక వారు ఇబ్బందులు ఎద ర్కొన్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు



నాయుడు ముందు చూపు ఉన్న నాయకుడు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాఫ్టవేర్ ను ప్రవేశ పెట్టి అభివృద్ధికి బాటలు వేశారని తెలియచేశారు. పల్లేల్లో అన్ని వర్గాల ప్రజలు సమస్యలను తెలుసుకునేందుకు పల్లే పండుగ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని రాష్ట్రంగా ఆద్రప్రదేశ్ను తీర్చి దిద్దేందుకు మన నాయకుడు చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతు ఉన్నట్లు చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి తాను శాయశక్తులా కష్టపడి పనిచేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకొంటానని చె ప్పారు.



# శ్రీవారి అభిషేక సేవలో నందమూరి రామకృష్ణ

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం వేకువజాము స్వామివారికి నిర్వహించే అభిషేకం సేవలో నందమూరి రామకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

**శ్రీవారి సేవలో పాల్గొన్న పలువురు సింగర్స్ :** తిరుమల శ్రీవారిని పలువురు సింగర్స్ దర్శించుకున్నారు. శుక్రవారం స్వామివారి విరామ సమయంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్, సింగర్స్ కార్తీక్, సాత్విక్‌లు దర్శించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# గ్రామపంచాయతీలు అభివృద్ధికి శిక్షణ

**- శ్రీకాళహస్తి ఈ టి సి సెంటర్ ప్రిన్సిపల్ నాగ పద్మజ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** రాయలసీమ జిల్లాలలో గ్రామ పంచాయతీలు అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించేందుకు రీజినల్ స్థాయిలో అధికారులకు శ్రీకాళహస్తి ఈటిసి కేంద్రంలో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. రెండు రోజులు పాటు నాలుగు జిల్లాలు చొప్పున జిల్లాలో ఉన్నత స్తాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీలులను సర్వతో ముఖాభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేసేలా రీజనల్ స్థాయిలో ఉన్నత స్థాయి అధికారులకు. తదుపరి దశల్లో క్షేత్రస్థాయి వరకు శిక్షణ ఇచ్చి సమగ్ర ప్రణాళికలు రూప కల్పనతో ఆర్థిక వనరులు కల్పించి గ్రామలు రూపు రేఖలు మార్చడమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నట్లు శ్రీకాళహస్తి ఈటిసి కేంద్రం ప్రిన్సిపల్ నాగ పద్మజ తెలిపారు. గ్రామ పంచాయతీలకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పథంలో నడిపించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బహుత్తర కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఈటీసీ కేంద్రంలో ప్రణాళికలు రూపకల్పనపై సమగ్ర శిక్షణ తరగతులు చేపట్టారు. ఈ నెల 23 నుంచి ప్రారంభమైన శిక్షణ తరగతులు తొలి విడతగా రీజనల్ స్థాయిలో సత్యసాయి, కర్నూలు. అనంతపురం జిల్లాలు ఉన్నత అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శుక్రవారం నుంచి కడప. అన్నమయ్య, తిరుపతి. చిత్తూరు జిల్లాలు ఉన్నత స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. జిల్లా స్థాయిలో జెడ్పీ సీఈవో. డిపిఓ. డిఆర్డిఏ పిడి. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్. జిల్లా స్థాయిలో నలుగురు ఎంపీడీవోలుకు. నలుగురు డి పి ఎల్ వో లు. నలుగురు గ్రామ కార్యదర్శులకు గ్రామపంచాయతీలు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై శిక్షణ ఇచ్చారు. రీజనల్ స్థాయి అధికారులు జిల్లా స్థాయిలో జిల్లా అధికారులుకు. మండల స్థాయి అధికారులుకు. పంచాయతీ స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి ప్రజలు భాగస్వామ్యంతో ప్రజాప్రతినిధులు సహకారంతో గ్రామాలను అత్యున్నత అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయనున్నారు.



# అఖిల భారత పశుగణన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ ను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆవిష్కరించారు. శుక్రవారం చిత్తూరులో మేయర్ ఎస్ అముద, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించే పశు గణనను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, తద్వారా ఖచ్చితమైన గణాంకాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో బహువిధ పశువైద్యశాల డీడీ సుబ్బమ్మ, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడీ చంద్రశేఖర్, రాజశేఖర్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.




# పశు గణనను రైతులు సద్వినియోగం చేసుకోవాలి- ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు మరింత ఆదాయం సమకూరేందుకు జాతీయ పశు గణన దోహద పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో 21వ జాతీయ పశుగణన 2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం 25 అక్టోబర్ నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ పశు గణన ప్రభుతం రూపొందించే పలు పథకాలకు రూపకల్పనలో సదరు సమాచారం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఉన్న పశువులు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ తదితర పశు సంపద కు సంబంధించిన వివరాలు సేకరించడానికి శాఖ తరపున ఒక ఎన్యుమరేటర్ వస్తారని, వివరాల సేకరణ అనంతరం సదరు ఇంటి గోడపై స్టికర్ మార్కింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వీధిలో తిరుగుతున్న పశువులు, కుక్కలు తదితర పశువుల వివరాలు కూడా సేకరిస్తారని తెలిపారు. ఈ సర్వే కొరకు గూడూరు నియోజకవర్గం లో 67 మంది ఎన్యుమరేటర్ లను, 13 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని అన్నారు. పది సంవత్సరాలకు ఒకసారి పశు గణన చేస్తారన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి మన ఇంటి వద్ద పెంచుకునే కోళ్లు,ఆవులు, గేదెలు పశువులు వాటి వివరాలు ఎన్యూమరేటర్ ఇంటింటికీ తిరిగి పశు గణన వివరాలను యాప్ నందు నమోదు చేస్తారని తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే ఈ సర్వే ద్వారా పశు సంపద పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పశువుల సంక్షేమం కోసం అనేక పథకాల రూపకల్పనకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. పశు సంపద గణన పక్కాగా నిర్వహించాలని తెలిపారు. ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ పెంపుడు జంతువులు కోళ్లు, గేదెలు, ఆవులు తదితర వివరాలు పూర్తి సమాచారం సేకరిస్తారు. ప్రభుత్వం తయారు చేసే ప్రణాళికలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పాడి రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. గోమాతను మనం కాపాడుకోవాలని కోరారు. సమావేశం అనంతరం ఎన్యుమరేషన్ కరదీపికను, వివరాల సేకరణ అనంతరం అతికించే స్టికర్ లను, ఐడీ కార్డులను, పోస్టర్లను, కర పత్రాలను, కిట్ బ్యాగ్ ను వారు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సురేష్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల- గూడూరు సదరు కార్యక్రమంపై సభికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కోట,వాకాడు వెటర్నరీ అసిస్టెంటు సర్జన్స్ పశు సంవర్ధక సహాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా

# టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**- త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సేవలు**
**- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా టీడీపి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. శుక్రవారం చిత్తూరు ఆర్టీసీ బస్టాండులో ఏడు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదు నెలలో చిత్తూరులో 27 బస్సులు ప్రారంభించడం జరిగిందని, శుక్రవారం ఆరు నూతన సర్వీసులు, ఒక టౌన్ సర్వీసును ప్రారంభించడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే చిత్తూరుకు ఆర్టీసీ బస్సులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఒక మంచి ముహూర్తంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానికులు, విద్యార్థుల కోరిక మేరకు చిత్తూరు నుండి అనుపల్లికి టౌన్ సర్వీసు ప్రారంభించామన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ఒక్క బస్సు ప్రారంభించలేదని, ఏపీఎస్ఆర్టీసీలో ఉన్నత పదవులు అనుభవించిన వారు సైతం చిత్తూరుకు ఒక్క బస్సు కేటాయించిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలోనే ప్రజల సౌకర్యార్థం చిత్తూరు లోనే 33 బస్సులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బస్సు సర్వీసులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆధునికరించిన కార్గో సర్వీస్ కేంద్రంలో పూజలు నిర్వహించారు. చిత్తూరు బస్టాండు నుండి కలెక్టరేట్, ప్రశాంత్ నగర్, మీదుగా అనుపల్లి టౌన్ సర్వీసు బస్సును ఎమ్మెల్యే స్వయంగా గాంధీ సర్కిల్ వరకు నడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, ఆర్టీసీ 1, 2 డిపోల మేనేజర్లు కృష్ణమూర్తి, రూపశ్రీ, ఆర్టీసి సిబ్బంది, మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ మేయర్ కటారి హేమలత, డెప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకిటీల, సీనియర్ నాయకులు వసంత్ కుమార్, ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.




## పేద చిన్నపిల్లలకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు
## : నరువి ఎండి సంపత్ వెల్లడి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పేద చిన్న పిల్లలకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలను అడయ్యార్ ఆనంద్ భవన్ (ఏ టు బి) రెస్టారెంట్స్ సామాజిక బాధ్యతలు భాగంగా నిర్వహించనున్నామని నరువి హాస్పిటల్స్ ఎండి డాక్టర్ జీవి. సంపత్ తెలిపారు. శుక్రవారం వేలూరులోని నరువి హాస్పిటల్లో చిన్నపిల్లలకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరువి హాస్పిటల్ ఎండి సంపత్ మాట్లాడుతూ ఈ ఉచిత గుండె శస్త్ర చికిత్సలు ఐదు నుండి 15 సంవత్సరాల లోపు ఉన్న వారికి నిర్వహిస్తామన్నారు. ప్రయోగాత్మకంగా మొదటగా వేలూరు, రాణిపేట, తిరుపతూర్, తిరువన్నామలై జిల్లాలలోని ప్రజలకు ఈ శస్త్ర చికిత్సలను వర్తింపజేశామన్నారు. ఎవరైతే పేద చిన్న పిల్లలు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారో, వారు వారి హెల్త్ రిపోర్ట్ లతోపాటు ఆ గ్రామ వీఏఓ సర్టిఫికెట్ ను తీసుకొని హాస్పిటల్ కు రావాలన్నారు. భవిష్యత్తులో ఈ శస్త్ర చికిత్సలు మంచి ఫలితాలను అందిస్తే మరిన్ని ప్రాంతాలకు విస్తరింప చేస్తామన్నారు. త్వరలో హెల్తీ ఇండియా - హ్యాపీ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటివరకు నరువి హాస్పిటల్లో 154 గుండె సంబంధిత శస్త్ర చికిత్సలను చేసామన్నారు. అడయార్ ఆనంద్ భవన్ ఎండి కె.టి. శ్రీనివాసరాజ మాట్లాడుతూ చిన్న సంస్థ నుండి ప్రారంభమై నేడు వివిధ ప్రాంతాలలో అడయార్ ఆనంద్ భవన్ బ్రాంచ్లను ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. కోవిడ్ సమయంలోను ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. గుండె శస్త్ర చికిత్సలు చేయించుకోదలచిన వారు సిటివిఎస్ విభాగ సమన్వయకర్త పాల్ సెల్వం 8754047796 ను సంప్రదించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నరువి హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్ హెన్రీ, చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ అరవిందన్ నాయర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జాకోబ్ జోస్, సిటివిఎస్ విభాగాధిపతి డాక్టర్ వినాయక్ శుక్ల పాల్గొన్నారు.

## అవగాహనతో ర్యాగింగ్ భూతాన్ని జయిద్దాం
**: జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అవగాహనతో ర్యాగింగ్ భూతాన్ని జయిద్దామని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు అన్నారు. శ్రీవేంటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంక్షేమ, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై విద్యార్థులకు "ర్యాగింగ్ పట్ల జాగృతి" కార్యక్రమం శుక్రవారం శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ సీనియర్, జూనియర్ విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ర్యాగింగ్ అనేక జీవితాలను ఛిద్రం చేస్తుందనీ, దీనికి కఠినమైనటువంటి శిక్షలు ఉన్నాయన్నారు. అదేవిధంగా డ్రగ్స్, సైబర్ క్రైమ్ వంటి వాటి పట్ల కూడా విద్యార్థులందరూ అవగాహనతో విద్యార్థి జీవితాన్ని సాగించి మంచి భవిష్యత్తును అందుకోవాలని తెలిపారు. విసి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ వర్సిటీలో అనేక ర్యాగింగ్ అవేర్నెస్ సైన్ బోర్డులను ఏర్పాటు చేయడమైనదనీ విద్యార్థులందరూ అవగాహన పెంచుకొని సహృద్భావంతో మెలుగుతూ ఉన్నత స్థానానికి ఎదగాలని చెప్పారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎమ్. భూపతి నాయుడు మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ చాలా అందమైన ముఖ్య దశ అనీ, సీనియర్ విద్యార్థి తాను విద్యాలయాలలో ప్రవేశించేటప్పుడు మొదట వారు ఎదుర్కొన్న మానసిక సంఘర్షణను గుర్తు చేసుకుని, మీ తర్వాత వచ్చినటువంటి జూనియర్ విద్యార్థులకు అలాంటి ఇబ్బందు లేకుండా సోదర భావంతో వాళ్లకు మీరే పెద్దలుగా దిశ నిర్దేశం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిసిడి ఆచార్య ఎన్. చంద్రాయుడు మాట్లాడుతూ ర్యాగింగ్ రహిత విశ్వవిద్యాలయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ మాట్లాడుతూ విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల ఎలాంటి సమస్య ఉత్పన్నమైన విద్యార్థి సంక్షేమ సాంస్కృత శాఖలో వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం ఉప కులపతి "యాంటీ - ర్యాగింగ్ ప్లెడ్జ్" నూ విద్యార్థులు అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య కేటి రామకృష్ణారెడ్డి, తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ, ఆచార్య మురళీధర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. హరికృష్ణ యాదవ్, వర్సిటీ సిఐ, ఎస్సై లు రామయ్య, వెంకట కిశోర్, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే చర్యలు తప్పవు: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలని, అన్ని ఆసుపత్రుల్లో ప్రసవ సమయంలో తప్పనిసరి డెలివరీ ప్రోటోకాల్ పాటించాలని, ప్రసూతి మరణాలకు బాధ్యులుగా తేలితే చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో జూన్ 2024 నుండి సెప్టెంబర్ 24 వరకు జరిగిన ప్రసూతి మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులతో, చికిత్స అందిందించిన డాక్టర్లు , అంగన్ వాడి, ఎ.ఎన్.ఎం. ఆశాలతో జిల్లా కలెక్టర్ మరియు మెటర్నల్ డెత్ సర్వేలన్స్ రెస్పాన్స్ కమిటి అధ్యక్షులు డా.ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన ఆడిట్ నిర్వహణ జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి పొరపాటుకు తావులేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వైద్యపరీక్షలు జరిపి తల్లి, బిడ్డ క్షేమానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులల్లో జరిగే మాతృ మరణాల పై సంబందిత బంధువులు వివరణ పరిగణలోకి తీసుకుంటామని , నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని అన్నారు. గర్భవతి నుండి ఆమె ఆరోగ్యం కోసం అంగన్వాడి పోషకాహారం అందించడం, ఎ.ఎన్.ఎం. ప్రతినెల ఆసుపత్రికి తీసుకువెళ్ళి పరీక్షలు నిర్వహించి అనీమియా వంటివి లేకుండా చూడటం, ఆశాలు వారు సరైన సమయానికి చికిత్స పొందుతున్నారా లేదా చూడాలని అన్నారు. ఒక మరణం జరిగితే ఆశా నుండి ప్రసవ సమయంలో వున్న డాక్టర్ వరకు భాధ్యత వహించాల్సి వుంటుందని , నిర్యక్ష్యంకు తావు ఇవ్వరాదని, ఇది వారి ప్రాణానికి సంబంధించిన అంశం అనేది గుర్తుంచుకోవాలని అన్నారు. మరణించిన వారి బంధువుల అభిప్రాయం మేరకు ఎవరి వద్ద తప్పు జరిగింది? అంగన్ వాడిల నుండి పౌష్టికాహారం అందకనా ? ఎ.ఎన్.ఎం. ప్రతినెలా సరైన సూచనలు ఇవ్వకనా? డ్యూటీ డాక్టర్లు, ప్రసవ సమయంలో వున్నా డాక్టర్లు సరైన చికిత్స ఇవ్వకనా? అనేవి రికార్డులతో పరిశీలించి చర్యలు తీసుకోనున్నామని అన్నారు. జూన్ 24 నుండి సెప్టెంబర్ 24 వరకు మరణించిన 4 మాతృ మరణాలకు చెందిన బందువుల స్టేట్ మెంట్ ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యం జీరో మరణాలని అన్నారు. అంగన్ వాడి లు, ఎ.ఎన్.ఎం.లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్యం, సౌకర్యాలను పేదలకు వివరించాలని, అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. సి ఆర్ రెడ్డి ఆసుపత్రి గూడూరు లో ఎక్కువగా సిజెరియన్ సర్జరీలు జరుగుతున్నాయని, దానిపై డిఎంహెచ్ఓ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్వేష్ ఆసుపత్రి గూడూరు లో జరిగిన మాతృ మరణంపై త్రిసభ్య కమిటీ తో విచారణ జరిపి చర్యలు తీసుకోవడానికి ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ కాలనీలు, గిరిజన ప్రాంతాలు, అక్షరాస్యత తక్కువ ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అంగన్వాడీ, మహిళా పోలీస్, ఆశాలు తదితరులు చైతన్య వంతులను చేయాలని అన్నారు. ఈ సమీక్షలో డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని జయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శాంత కుమారి, అదనపు డిఎంహెచ్ఓ ఓ.శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థ సారధి రెడ్డి, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించినందుకుగాను శుక్రవారం స్థానిక కార్వేటినగరం రోడ్డు కూడలిలో ఆయన ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి కొత్త నిర్వచనం చెప్పారన్నారు. సీనరేజ్ తో పాటు జీఎస్టీ కూడా రద్దు చేసి ఉచిత ఇసుక విధానం అమలు చేయడం టిడిపికే సాధ్యమైందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇసుక రేట్లు అధికంగా ఉండటం వల్ల భవన నిర్మాణ కార్యకలాపాలు తగ్గిపోయి, ఆ రంగంలోని కార్మికుల వీధిన పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇపుడు వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర మంగళం ఎంపీటీసీ శ్రీజ బాలాజీ నాయుడు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇ. రవి నాయుడు, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.ధనపాల్,మాజీ ఎంపీటీసీ పాండురంగయ్య,జిల్లా టీఎన్ టియుసి కార్యదర్శి అరవప్రకాష్,నియోజకవర్గ మహిళా కార్యదర్శి నాగరత్నమ్మ,మాజీ మండలపార్టీ అధ్యక్షులు విజయ్ శేఖర్ నాయుడు,జె మధుసూదనరాజు,హెచ్ విజయ్ ,శంఖు నాదన్,హెచ్ సుబ్రమణ్యం,కుమార్ రెడ్డి,శేఖర్ రెడ్డి,మణికంఠ,పోతుగుంట అప్పయ్య,పోతుగుంట కృష్ణమనాయుడు,పోతుగుంట రమేష్,పాల్గొన్నారు.



## 28న హిమజ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్ మెంట్ ఎక్సజెంజ్ సీడప్, డి ఆర్ డి ఏ సంయుకంగా స్థానిక హిమజ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు కళాశాల చైర్మన్ సురేంద్ర రాజు, ప్రిన్సిపాల్ ఎస్. లోకనాథంలు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఐదు బహుళ జాతీయ సంస్థల వారు పాల్గొని అభ్యర్థులు ఎంపిక చేస్తారని వారు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10, ఇంటర్,డిగ్రీ పాస్, పెయిల్, ఐ ఐ టి చదివిన 18 నుంచి 32 ఏళ్ళ వయస్సుగల స్త్రీ, పురుషులు అర్హులు అన్నారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 6300954441,9963561755 చరవాణి ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## వర్షం నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: నగర** పరి ధిలోని ఒకటవ, ఆరవ డివిజన్ పరిధిలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమస్యను పరిష్కరించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. దీనితో అధికారులు వెంటనే జెసిబితో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి సమన్వయ పరివేక్షణలో వర్షపు నీటిని దారి మళ్ళించారు. నీటిని తొలగింపుకు కృషి చేసిన ఎమ్మెల్యేపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారని రాజ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన బాబ్జీ, హేమంత్, వంశీ, బాలాజీ, పురుషోత్తం పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకి అంతరాయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** నగర పరిధిలో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ శ్రీనివాసం, రవీంద్ర నగర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు, చెట్టు కొమ్మలు క్లియరెన్స్ పనులు చేపట్టిన కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజలు విద్యుత్ సరఫరా అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## రణధీరపురం కార్యదర్శిగా నాగరాజు



**మంగళం, మేజర్న్యూస్:** తిరుపతి మంగళం రణధీరపురం పంచాయతీ కార్యదర్శి గా నాగరాజు బాధితులు స్వీకరించడం జరిగింది. గతంలో ఈయన తిరుపతి రూరల్ మండలం తన పల్లి పంచాయతీలో పనిచేశారు. బదిలీపైన ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోనే సమస్యలను తనకు అర్జీ రూపంలో ఇవ్వాలన్నారు. అలాగే పంచాయతీ పరిధిలో ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకెళ్తామన్నారు.

## పిల్లమేడులో భూములు రీసర్వే, గ్రామ సభ



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలోని పిల్లమేడులో శుక్రవారం భూములు రీసర్వే గ్రామ సభ నిర్వహించారు. పిల్లమేడు రెవిన్యూ పరిధిలో గల భూ సమస్యలకు సంబందించి స్థానికుల నుంచి అధికారులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు పరిష్కరించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తోందన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియెగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ సభలో డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాఘవయ్య. మండల సర్వేయర్ హరినాథ్. పెద్దకనపర్తి గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణమూర్తి. సచివాలయ సర్వేయర్లు రాఘవ. ఆరిఫ్, సుకన్య. అంజలి. కమ్యూనిటీ సర్వేయరు సత్యనారాయణ. పిల్లమేడు రైతులు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడతున్నాం ఆదుకోండి మహా ప్రభు

**కుప్పం, మేజర్న్యూస్:** నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న



పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు గత ఆరు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నా నేపథ్యంలో శుక్రవారం చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారిని కలిసి తమ యొక్క ఇబ్బందులను ఆర్థిక పరిస్థితులను తెలియజేయడం జరిగింది. వెంటనే విద్యాశాఖ అధికారి స్పందించి మీ యొక్క సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు అతిథి అధ్యయకుల సంఘం అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, లేడీ జనరల్ సెక్రెటరీ సుజాత ,మునుస్వామి శివశ్రీ, మనోహర్, పరంధమయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంగళం సెక్రటరీగా లావణ్య బాధ్యతలు..



**మంగళం, మేజర్న్యూస్:** తిరుపతి అర్బన్ మండలం మంగళం పంచాయతీ కార్యదర్శిగా లావణ్య బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న మంగళం పంచాయతీ నందు త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతి సౌకర్యాలు కల్పిస్తూ, స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎల్లవేళలా పంచాయతీ సిబ్బంది, అందుబాటులో ఉంటామన్నారు.

## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి..



**మంగళం, మేజర్న్యూస్:** ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని సప్తగిరి పంచాయతీ కార్యదర్శి జయ శంకర్ అన్నారు. ఈయన గతంలోనే తిరుమల నగర్ పంచాయతీలో గ్రేడ్ 5 కార్యదర్శిగా పనిచేశారు, ఈ సందర్భంగా సప్తగిరి నగర్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. సప్తగిరి పంచాయతీ పరిధిలోని, ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే

**- పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి**

**- కార్యకర్తలు కదం తొక్కాలి**

**- తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు**



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ దేనని పిసిసి ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఈద సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతిలోని యూత్ హాస్టల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ నవంబర్ 7వ తేదీన విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ పటిష్టతకు, భవిష్యత్ కార్యాచరణకు దిశా నిర్దేశం చేస్తారని వివరించారు. కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పక్కదారి పట్టించే కార్యక్రమాలకు తెరలేపిందన్నారు. ( పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రజలను మభ్య పెట్టే పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖజానాలో డబ్బులు లేవని విడతల వారీగా అమలు చేస్తామని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ ఈ దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఒక్కటే శ్రీరామరక్ష అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం ముందడుగు వేయాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ఏపీ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాంగాటి గోపాల్ రెడ్డి, ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు గోపి గౌడ్, తిరుపతి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేష్ రెడ్డి, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు కలందర్, పిసిసి ఎస్సి విభాగం మాజీ కన్వీనర్ బోయన నరేంద్ర, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం నిధికి 5 లక్షల విరాళం

**- ఎడిఫై సంస్థ విద్యార్థులకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదే వరద బాధితులు సహాయాలను ముఖ్యమంత్రి సహాయనిధికి తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు సమీపంలోని ఎడిఫై విద్యాసంస్థల విద్యార్థులు రూ.5 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి విరాళ చెక్కును ఏడిఫై విద్యార్థులు ఉపాధ్యాయులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వారిలో సేవా భావం రావడం గొప్ప విష యమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇచ్చిన ఎడిఫై సంస్థ విద్యా ర్థులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందనలు తెలియజేశారు. ఎడిఫై విద్యార్థుల అందరికీ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్నవారికి సాయం అందించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన అందరిలో రావాలని ఆయన కోరారు.





## తిరుమలలో విశాఖ శారద పీఠాన్ని పరిశీలించిన తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్

**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వరుని వద్ద ఆటలు ఆడితే ఇలానే ఉంటుంది.స్వామీజీలు వచ్చి స్వామి వారి ఆస్తులు కొట్టేస్తాం అంటే కుదరదు.గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి తిరుమలలో స్థలాన్ని స్వరూపానందకు అక్రమంగా ఇచ్చారు. అన్ని మఠాలు ఒకలా ఉంటే స్వరూపానంద మఠం మరోలా ఉంది. ఇష్టానుసారం తిరుమలలో కట్టడాన్ని కట్టేశాడు. ప్రభుత్వం మారిన వెంటనే ఇది అక్రమ కట్టడం అని జనసేన తరపున నిరసన తెలిపాం. డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాం.నిన్న కాబినెట్ మీటింగ్లో ఈ అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆర్డర్ పాస్ చేశారు. ఈ అక్రమ కట్టడంపై టీటీడీ చర్యలు తీసుకోవాలి కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు.

## పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పి శ్రీనివాసరావుకు జిల్లా జడ్జిగా పదోన్నతి.



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ పగడాల శ్రీనివాసరావుకు జిల్లా జడ్జిగా పదోన్నతి పొందారు. ఆ మేరకు శుక్రవారం జిల్లా జడ్జిగా పదోన్నతి రావడం పై ప్రొసీడింగ్స్ వచ్చాయి. పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జిగా గత మూడు సంవత్సరాల క్రితం ఆయన బాధ్యతలను పలమనేరులో చేపట్టారు. అప్పటినుండి పలు రకాల కేసుల పరిష్కారానికి తన వంతు నిత్యం కృషి చేశారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులు వృద్ధాప్యంలో ఆశ్రమాలకు తరలించడం ఇంటి నుండి గెంటి వేయడం లాంటి వాటిపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించారు.లోక్ అదాలత్ లో చాలావరకు కేసుల పరిష్కారానికి కృషి చేశారు.మారుమూల ప్రాంతాలకు వైద్యం అందుబాటులో వచ్చేటట్లు సంబంధిత అధికారులకు తెలిపి చొరవ చూపారు.ఐసిడిఎస్ అధికారులకు బాల్య వివాహాలపై డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించడంచిన్న పిల్లలను పనులలో పెట్టుకో కూడదన్న వాటిపై 12 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న రెండు సివిల్ దావా కేసులను పరిష్కరించి రెండు కుటుంబాలకు మధ్య సామరస్యంగా పరిష్కరించారు. ఇలాంటివి అధిక మొత్తంలో కేసుల పరిష్కారానికి తన వంతు ఆయన కృషి చేయడం పట్టణ సమీపంలోని 70 ఎకరాలు వివాదాన్ని కూడా ఎట్టకేలకు పరిష్కరించారు. కోర్టు ఆవరణలో స్వచ్ఛతాహి కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాలలు పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సరస్సులు ఏర్పాటు చేసి చట్టాలపై విద్యార్థులకు అవగాహనకల్పించారు.

## నీ అక్షరం ప్రజాపక్షం యాదవ యువకిశోరం విజయ్

**– యాదవ సంఘం విజయ్కు ఘన సన్మానం**



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మకంగా జరిగిన తిరుపతి ప్రెస్ క్లబ్ ఎన్నికలలో యాదవ యువకిశోరం సంయుక్త కార్యదర్శిగా 235 ఓట్లు తో ఎన్నికైన విజయ్ యాదవ్ (చెంచు బత్తయ్య) సందర్భంగా అఖిలభారత యాదవ సంఘం ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక కె.ఆర్. రెసిడెన్సి నందు యాదవ సంఘం నాయకులు శంకర్ యాదవ్, మురళి యాదవ్, కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో దుశ్శాలవతో ఘనంగా సత్కరించి పుష్పాలను అందజేశారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ... మీ అక్షరం ప్రజాపక్షం కావాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజల కోసం పరితపించే మా ఆత్మీయ సోదరుడు విజయ్ ను ప్రెస్ క్లబ్ లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేసి జర్నలిస్టుల మిత్రులకు కూడా సేవలందించాలని విజయ్ ను కోరారు. భవిష్యత్తులో జర్నలిస్టుల జిల్లా,రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదగాలని అన్నారు. కుల, మతాల ఆతీతంగా ప్రతి ఒక్క జర్నలిస్టుల కు సేవలందించారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయాదవ్, ఏపీ యాదవ్ గణేష్ యాదవ్లతో పాటు పలువురు యాదవ సోదరులు పాల్గొన్నారు.

## గ్రీన్ కుప్పం - క్లీన్ కుప్పంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- కమిషనర్ శ్రీనివాస రావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘం నందు గ్రీన్ కుప్పం - క్లీన్ కుప్పంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కమిషనరు శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని లోని ప్రదాన కూడళ్ళు, డివైడర్ రోడ్ల యొక్క సుందరీకరణ పనులలో భాగంగా వివిధ మొక్కలను నాటుటకు గాను కలకత్తా నుండి వివిధ రకాల మొక్కలను దిగుమతి చేసుకోవడం జరిగినదన్నారు.సదరు మొక్కలను శుక్రవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ప్రాజెక్ట్ డైరెక్టర్, కడ వికాస్ మర్మత్, కమిషనర్ వి.శ్రీనివాస రావు , కుప్పం పురపాలక సంఘం వారిచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి.పట్టణ అధ్యక్షులు ఎస్.రాజ కుమార్, 20వ వార్డు కౌన్సిలర్ ఎస్.సోమశేఖర్, 22వ వార్డు కౌన్సిలర్ బి.సురేష్ కుమార్, జనసేన కన్వీనర్ నరేష్, మాజీ సర్పంచ్ డా.వి.వెంకటేష్ మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలో క్రీడలకు పెద్దపీట



**యాదమరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో టిడిపి కుటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయు డు అన్నారు. నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పెన్సింగ్ అండర్ 17 పోటీలలో యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పోటీలలో పాల్గొని బంగారు, వెండి, కాంస్య, పథకాలు సాధించిన విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని అన్నారు. మన రాష్ట్రానికి చెందిన పీవీ సింధు, కోనేరు హంపి, ద్రోణ వల్లి హారిక, పుల్లెల గోపీచంద్, కరణం మల్లేశ్వరి, వంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవలన్నారు. మీరు కూడా భవిష్యత్తులో క్రీడలలో మన దేశానికి ప్రాతినిత్యం వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెచ్ఎమ్ గిరి రాజా, పిడి రవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రైతులకు అనుబంధ పరికరాలు పంపిణీ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలో శనివారం ఉదయం 10 గంటలకు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ వారి చేతుల మీదుగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో రైతులకు వ్యవసాయ అనుబంధ పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



చిట్టమూరు మేజర్‌న్యూస్: మండలం మల్లాంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు వెంకట శేషారెడ్డి సంవత్సరీకం సందర్భంగా మల్లాం పరిసర ప్రాంత పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.వెంకట శేషారెడ్డి చనిపోయి గురువారానికి సంవత్సరం కావడంతో ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ పెళ్లూరు సందీప్ రెడ్డి,దువ్వూరు చంద్రమోహన్ రెడ్డి, దువ్వూరు సాయి మౌళిరెడ్డి చేతుల మీదుగా 500 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పెళ్లూరు గీతారెడ్డి తండ్రి,మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతి మామగారైన వెంకట శేషారెడ్డి ఈ ప్రాంత పేదలతో ఉన్న అనుబంధానికి గుర్తుగా,తమ వంతు సాయంగా కోటిగుంట, గొల్లపాలెం,ముక్కిడిపాలెం ప్రాంతాలకు చెందిన పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## ఎక్సైజ్ ఏసీ బాలకృష్ణకు సన్మానం



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమితులైన ఎస్ బాలకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం ఎం ఆర్ పల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో బాలాజీ నర్సింగ్ ఇన్‌స్ట్యూషన్ అది.నేత, సినీ నిర్మాత ఎలమంచిల ప్రవీణ్ ఆధ్వర్యంలో సినీ డైరెక్టర్ సోమ సుందరం సినీ కొరి యోగ్రాఫర్ పవన్ విక్కి టిడిపి నాయకులు కరణం హిమత్, వంశీ ఘనంగా సన్మానించి అభినం దనలు తెలిపారు. విజ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ బాలకృష్ణ గతంలోను తిరుపతిలో మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని, అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టి తమకు అండగా నిలిచారని కొనియాడారు. ఇటువంటి ప్రభుత్వ అధికారులు వారి విధులు నిర్వహిస్తూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినంద్ నియమన్నారు.

### పాఠశాల పైకప్పు కూల్చేశారు...

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణలో భాగంగా బాగా వున్న పాఠశాల పైకప్పు కూల్చేశారు. పాఠశాలను పునః నిర్మించేందుకు నిధులు లేక పోవడంతో అర్ధాంతరంగా పాఠశాల పనులు నిలిపివేశారు. దీంతో పాఠశాల మొండి గోడలతో వుంది. ఇకనైనా సంబంధిత అధికారులు పాఠశాలకు పైకప్పు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గంగాప్రసాద్‌ను విమర్శించే స్థాయి మీకు లేదు- ఎమ్మెల్యే పాశిం



గూడూరు, మేజర్‌న్యూస్: పారిశ్రామిక వేత్త, తెలుగుదేశం నాయకులు కొండేపాటి గంగాప్రసాద్‌ను విమర్శించే స్థాయి అర్హత వైసిపి నాయకులకు లేదని ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌డిసిసిబి మాజి ఛైర్మెన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్థాయికి మించి గంగాప్రసాద్‌పై ఆరోపణలు చేశారన్నారు. నాడు గంగాప్రసాద్ ప్రాపకం కోసం ప్రాకులాడిన రోజులు మరిచి పోయారా అని ప్రశ్నించారు. రహదారిపై మృతదేహాలతో ధర్నాలు చేయడం వంటి చౌకబారు రాజకీయాలు చేసుకునే మీరు విమర్శించడమా. కామిరెడ్డకితోడా అన్నట్లు మాజి ఎంఎల్ఏ సంజీవయ్య వత్తాసుగా మాట్లాడడం సిగ్గు చేటన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పాల్పడిన దురాగతాలకు తగిన గుణపాఠం తప్పదన్నారు. నాడు తమపై మాపార్టీ కార్యకర్తలను కేసులు పెట్టి రాజకీయంగా వేధింపులు మరిచారా అని ప్రశ్నించారు. తమ పార్టీ కార్యక్తలకు తామెప్పుడు అండగా ఉంటామని గతంలో వేధింపులకు పరిహారం చెల్లించు కోవల్సిందేనని హెచ్చరించారు. ఈ సమావేశంలో పులిమి శ్రీనివాసులు, పట్టాభిరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, బిల్లు చెంచురామయ్య, సతీష్‌యాదవ్, వాటంబేటి శికుమార్, పచ్చా వెంకటేశ్వర్లునాయుడు, వెంటేశ్వర్లురాజు, భాస్కర్‌రెడ్డిఇ, రహీమ్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరగతిన తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దాలి

**కేంద్రమంత్రికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వినతి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో తిరుపతి ఒకటని, ఈ నేపథ్యంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్ర యంగా గుర్తించి త్వరగతిన తీర్చిదిద్దాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కోరారు. శ్రీవారి దర్శనార్థం తిరుపతికి చేరుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రాయలసీమ ప్రాంతంలో లక్షలాదిమంది ఉపాధి అవసరాల కోసం ఇతర దేశాలకు వెళుతున్నారని, అంతర్జాతీయ విమానాశ్రయంగా గుర్తింపు పొందితే వారందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ గుర్తింపు రావడంతో తిరుపతి నగరానికి మరింత అభివృద్ధి చెంది యాత్రికులు శ్రీవారి దర్శనానికి గమనియంగా పెరుగుతారని తెలియజేశారు.

భారతదేశ మొత్తం విమాన ప్రయాణం చేసి శ్రీవారి దర్శనానికి రావడానికి ఇష్టపడతారని, విదేశాల నుంచి వచ్చే వారు హైదరాబాద్ చెన్నై బెంగళూరులో ఆగి తిరుపతికి చేరుకుంటున్నారు. మహానగరాలలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల కార్గో సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సేవలో తిరుపతి విమానాశ్రయానికి రావడంతో మరింత అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. అలాగే విదేశాల నుంచి ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తిరుపతి విమానాశ్రయాన్ని త్వరగా అంతర్జాతీయ విమానాశ్రయంగా పరిణిగించి తీర్చిదిద్దాలని కోరారు. అంతర్జాతీయంగా గుర్తింపు వస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. విమానయాన శాఖ ఈ ప్రాజెక్టు తీసుకొస్తే ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో గర్వకారణంగా నిలుస్తుంది అన్నారు. వీలైనంత త్వరగా గుర్తింపు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు తిరుపతి విమానాశ్రయం అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించి తిరుపతి విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తామని మంత్రి చెప్పారు.

## పురపాలక సంఘం కార్మికుల ధర్నా



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు (అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం పురపాలక సంఘంలోని మస్టర్ పాయింట్లలో మున్సిపల్ సంఘం పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్మికులు దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలపై ధర్నా చేశారు. సోమవారం (28వ తేదీ) జరగబోయే మున్సిపల్ ఆఫీసుల వద్ద మహాధర్నాను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి. శివకుమార్, పి.శ్రీనివాసులు, బి.వి.రమణయ్య, యస్.సురేష్, రాఘవయ్య, అల్లం శాంతి వర్ధన్, పెంచల ప్రసాద్, భూలోక మురళి, అంకయ్య, నందిపాక వెంకటేశ్వర్లు సూరి పోగు గిరి తదితరుల పాల్గొన్నారు.



## యాదమరిలో యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా పార్థసారథి కార్యదర్శిగా సర్దార్**

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం గురువారం మండల కేంద్రంలోని మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జరిగినది. నూతన కార్య వర్గ ఎన్నికకు చిత్తూరు యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నా యుడు, కార్యదర్శి మణికంఠ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు యు టి ఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎం శేఖర్, మండల అధ్యక్షులుగా కే పార్థసారథి, ప్రధాన, కార్యదర్శిగా డి సర్దార్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం సురేష్ కుమార్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా జహరేనా, కోశాధికారిగా డిజి గిరిబాబు, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ టి సుబ్రమణ్యం, ఆడిట్ కమిటీ సభ్యులు చిట్టిబాబు, కార్య దర్శులు ఏ మూర్తి ,తులసి మునయ్య ,జ్యోతి, శారద లతా రాసి, మణి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంట పల్లి సురేష్, జిల్లా కౌన్సిలర్స్ రెహనా బేగం, మల్లికార్జున, సురేష్, సుల్తాన్, గౌరవ సలహాదారులు శివాజీ గణేషన్ ,వై ఆర్ కృష్ణయ్య , షణ్ముగం, రమేష్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చండి సారూ...

**- ప్రమాదాలకు నిలియంగా రహదారులు...**

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వర్షాలు పడుతుండటంతో ప్రమా దాలకు నిలయంగా ఆర్ అండ్ బి రహదారులు మారాయి. పరమాల నుంచి అనుప్పల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఉండడంతో వర్షపు నీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులకు రోడ్డుపై నీటిలో గుంతలు కనిపించక ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. టీటీ కండ్రిగ సమీపంలో ఉన్నా గుంతలలో శు క్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనం బోల్తా కొట్టి ఇరువురికి గాయాల య్యాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చాలని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లపదలను తొలగించమని పలువురు కోరుతున్నారు.



## వైభవంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శు క్రవారం పూజ అత్యంత వైభవంగా జరిగింది. ద్రౌపతి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిం చారు. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొ ని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్ర సాదాలు భక్తులు అందుకున్నారు. రాత్రు లందు భజన కార్యక్రమం నిర్వహించారు. ఉభయదారులకు ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి తాంబూలాలు ఇచ్చి ఆలయ మర్యాదలు చేశారు.

## తిరుమలలో టీటీడీ ఈఓ విస్తృత తనిఖీలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా వకుళామాత కేంద్రీయ వంటశాలను పరిశీలించిన ఈఓ నూతనంగా నిర్మిస్తున్న పీఏసీ-5ను తనిఖీ చేశారు. అక్కడ పనుల పురోగతి గురించి ఇంజినీరింగ్ అధికారులతో ఆరాతీశారు. అనంతరం కౌస్తుభం, సప్తగిరి, ఎస్ఎంసీ, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద హెూటళ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శిలా తోరణం వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఔటర్‌రింగ్ రోడ్డులో భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్మిస్తున్న నూతన క్యూలైన్లు, మరుగుదొడ్లు, ఫుడ్ కోర్టులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో టీటీడీ సిఈ సత్యనారాయణ, ఈఈలు వేణు గోపాల్, సుబ్రహ్మణ్యం, డీఈ చంద్రశేఖర్, ఎస్టేట్స్‌అధికారి వెంకటేశ్వరులు, డిప్యూటీ ఈఓ (హెల్త్) ఆశాజ్యోతి, హెల్త్ అధికారి డా. మధుసూదన ప్రసాద్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధుల కృషితో అభివృద్ధికి జీవం

### పులివర్తి నాని ఎమ్మెల్యే చంద్రగిరి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అధికారులు ప్రజాప్రతినిధుల కృషితో చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి జీవం పోద్దామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయానికి విచ్చేసిన ఎంఎల్ఏ కు ఎంపీపీ మావిళ్ళ హేమేంద్రకుమార్ రెడ్డి, ఎంపిడిఓ శేఖర్, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముందుగా పశువుల ఆసుప్రతిలో 2వ అఖిలభారత పశుగణన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపిడిఓ సమావేశ మందిరంలో కొత్తగా బదిలీపై వచ్చిన వారితో పాటు అధికారుల అందరిని పరిచయం చేసుకున్నారు. మండలం పరిధిలోని పంచాయతీలో వున్న సమస్యలను అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి నిధుల లభ్యతను బట్టి యుద్ధ ప్రాతిపదికన చిన్నచిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఎంయల్ఏ ఆదేశాలు జారీ చేశారు. మేజర్ పంచాయతీలో డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని అధికారులకు



సూచించారు. అన్ని గ్రామాలలో డ్రైనేజీ, నీటి ట్యాంక్‌లు, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు.

### భూ సమస్యలపై దృష్టి సారించాలి

చంద్రగిరి మండలంలో భూ తగాధాలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిపైన అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాని నొక్కి చెప్పారు. గత పాలకులు వల్ల ప్రభుత్వ భూమి చాలా వరకు దురాక్రమనకు గురైందని దానిని ఒకసారి పరిశీలించి నివేదికలు తయారు చేయాలన్నారు. చంద్రగిరి పట్టణానికి అవసరమగు గోవింద ధామం స్థల సేకరణ వారం రోజులలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చంద్రగిరి- శ్రీనివాసమంగాపురం దారిలో పౌల్ట్రీ షెడ్డు వద్ద ఆర్టీసీ డిపోకు స్థల సేకరణ చేయాలని కోరారు. ముఖ్యంగా తొండవాడ హౌసింగ్ కాలనీలో సమస్యలు, బినామి పేర్లతో ఉన్న ఇంటి పట్టాలను గుర్తించి, పట్టా హక్కు దారులకు న్యాయం చేసే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు. గత ప్రభుత్వంలో కళావిహీనమైన గ్రామాలలో మనమందరం కలిసి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నిధుల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదని,చంద్రన్న ఉండగా మనకు నిధుల విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు. బాధ్యతగా, శ్రమించి పనిచేసే అధికారులకు తామెప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అధికారులంతా టీం సభ్యులని కలిసి అందరూ బాధ్యతగా పనిచేస్తే చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చు ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, పాత, కొత్త పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఐఐటి టి20 క్రికెట్‌కు సంస్కృతి వర్సిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 26 నుంచి రెండు రోజులు పాటు జరిగే ఫియస్టాలో ఐఐటి, టి20 క్రికెట్‌కు జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం సిబ్బంది జట్టు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి విశ్వవిద్యాలయ సిబ్బంది క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపారు. వివిధ క్రీడా కార్యక్రమాలలో విద్యార్థులు, సిబ్బందిని ప్రోత్సహించడంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం కృషిని ఆయన అభినందించారు. సిబ్బంది క్రికెట్ టీమ్ గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వివిధ క్రికెట్ లీగ్‌లలో పాల్గొంటుందన్నారు. ఎఫ్ఐటి ఇండియా వార్షిక క్రీడలు, ఇతర ఆహ్వాన టోర్నమెంట్‌లు, కార్పొరేట్ లీగ్‌లతో సహా సిబ్బందిలో క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించడంలో క్రీడా కార్యదర్శి సేతురామ్ కీలకపాత్ర పోషించారు. ఆయన జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం విద్యార్థులు సిబ్బందితో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో క్రికెట్ అకాడమీ క్రీడాకారులతో అనేక మ్యాచులు నిర్వహించారు. అక్టోబర్ 26 27 రెండు రోజులు పాటు జరిగే ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ కి ప్రొఫెసర్ కె.ఎస్.సతీష టీమ్ మేనేజర్‌గా వ్యవహరించునున్నారు.



**యూనివర్సిటీ క్రికెట్ టీం సభ్యులు...** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం క్రికెట్ టోర్నమెంటులో వి.సేతురామ్ (కెప్టెన్), ప్రొ.పంకజ్ కుమార్ వ్యాస్, డాక్టర్ హన్స్ ప్రభాకర్ రవిదాస్, డాక్టర్ సంతోష్ మాఝీ, డాక్టర్ లక్ష్మణ్‌కుమార్, డాక్టర్ మాధవరావు డా.ఎన్.వి.శ్రీనివాసరావు, డా.కె.శంకర్ నాయక్ ఇ.వినయ్ కుమార్, బి.ఉదయ్ శంకర్, టి.పవన్ కళ్యాణ్, కె.వై.హర్షవర్ధన్‌కుమార్, వి.జయకృష్ణ, డి.కె.పార్థిబన్, డి.దినేష్, టి.సుధీర్ సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. జట్టు సభ్యులందరికీ వీసీ శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా ముద్దాయిలు అరెస్ట్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లుకు గంజాయి అక్రమ రవాణా గురించి రాబడిన సమాచారం మేరకు తిరుపతి-నాయుడు పేట శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు స్వర్ణముఖి నది పాత బ్రిడ్జి దగ్గర విశాఖపట్టణం నుండి





తిరుపతికి గంజాయి తీసుకువస్తు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో అమ్మడానికి వచ్చిన పొన్నూరు బాబు తండ్రి వెంకటేష్, అంబురు మహారాజ్‌పురం, అరుంధతి వాడ ఎస్ఆర్.పురం మండలం, రాజన్‌కుమార్ తండ్రి జోసెఫ్ ఉదయగిరి విలేజ్, గజపతి జిల్లా ఒడిశా ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12 కేజీలు గంజాయి, నాలుగు వేల రూపాయలు డబ్బులను తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాదీనపరచుకుని కేసు నమోదు చేయడమైనది అని టూ టౌన్ పోలీసులు తెలిపారు.

## హెూంగార్డ్స్ పిల్లల విద్యకు ప్రోత్సాహం

### ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

**చిత్తూర్ అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 18మంది హెూం గార్డ్స్ పిల్లలకు చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కులను జిల్లా పోలీస్ కార్యాలయములోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో అందజేసారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల విద్యకు ప్రోత్సాహం కల్పించడం, వారి భవిష్యత్తు పురోగతికి





సహకరించడం ప్రధాన లక్ష్యం అని హెూమ్ గార్డ్స్ తమ కుటుంబాన్ని, పిల్లలను ఉత్తమమైన విధంగా నడిపించడానికి ఎంతో కష్టపడుతున్నారని, వారి పిల్లల విద్యాభ్యాసానికి పునాది వేయడం వలన సంతోషంగా ఉందన్నారు. హెూమ్ గార్డ్స్ వంటి సిబ్బంది సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో, ప్రజలకు అండగా నిలవడంలో ఎంతో కృషి చేస్తున్నారు. వారికి సంబంధించిన కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా పిల్లలకు విద్యకు ప్రోత్సాహం ఇవ్వడం వారి త్యాగానికి, సేవకు గౌరవం తెలియజేయడమేనని ఎస్పీ అన్నారు. ఈ స్కాలర్‌షిప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విజ్ఞానం ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ ఆర్.శివానంద కిషోర్, ఏ.ఆర్ డి.ఎస్పీ మహబూబ్ బాష, ఎస్.బి. ఇన్స్పెక్టర్ భాస్కర్, ఆర్.ఐ. అడ్మిన్ సుధాకర్, ఆర్ఐ ఎంటిఓ భాస్కర్, హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

చంద్రగిరి నియోజకవర్గం :
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

వెంకటగిరి నియోజకవర్గం :
1. బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116

# నెలవారీ నేర సమీక్షా సమావేశం

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ సావేరి కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం తిరుపతి, తిరుమల, చంద్రగిరి, రేణిగుంట, శ్రీకాళహస్తి సబ్ డివిజన్ల పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది. కేసు దర్యాప్తు లో తీసుకోవాల్సిన విషయాల గురించి వివరించి పలు సూచనలు, సలహాలు తెలియజేసారు.కేసు నమోదు చేయడం ముద్దాయిలను అరెస్టు చేయడం సరిపోదు.. నాణ్యమైన దర్యాప్తు చేసి.. బాధితులకు న్యాయం చేసినప్పుడే పోలీసుల బాధ్యత సార్థకం. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసుల దుకాణాలు నిర్దేశిత ప్రాంతంలోనే ఏర్పాటు చేసే విధంగా స్థానిక పోలీసులు చర్యలు తీసుకోవాలని న్యాయం కోసం ప్రజలు ఏ సమయంలో స్టేషన్ కు ఫిర్యాదు వచ్చినా, స్వీకరించి సమగ్రంగా విచారణ జరపాలన్నారు. కేసుల పట్ల శ్రద్ధ చాలా అవసరం.. పోలీసులు అందరూ తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. నేరాలపై అలసత్వం పనికిరాదు. సమాచారం అందిన వెంటనే స్పందించాలి నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. ఉన్నది ఉన్నట్లుగా దర్యాప్తు చేయండి క్రిమినల్స్ కదలికలు, అలవాటుపడిన నేరస్తుల గురించి తెలుసుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నైపుణ్యాన్ని పెంచుకొని కేసుల్లో పురోగతి సాధించాలి. స్టేషన్ కు వచ్చే వారి సమస్యలను విని, విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలి. స్టేషన్‌లోని సిబ్బందికి ఏ పని అప్పగించినా ఆ పని పూర్తి చేసే విధంగా సిబ్బందిని తర్ఫీదు చేయాలి నేరాలు ఎక్కువగా జరిగే హాట్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి, నివారణ కొరకు తగు చర్యలు తీసుకోవాలి జిల్లాలో ఎక్కడా బెల్ట్ షాపులు లేకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం జిల్లా సరిహద్దుల వద్ద సమీకృత చెక్పోస్టులను బలోపేతం చేసి సీసీ కెమెరాలు సాయుధ సివిల్ పోలీసులు నిరంతరం వాహన తనిఖీలు చేసే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఆయుధ లైసెన్సులు ఉన్న వ్యక్తులు ఎవరైనా నేరాలలో సంబంధిపడి ఉంటే, వారి యొక్క ఆయుధ లైసెన్సులను వెంటనే రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. గంజాయి మూలాలపై ఉక్కు పాదం మోపి.. గంజాయి విక్రేతలు, వినియోగదారులు, ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఫిర్యాదులపై నిర్ణీత గడువులోగా నాణ్యమైన విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఆన్లైన్లో అప్డేట్ చేయాలి. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటిని త్వరగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేయాలి. అధికారులు ప్రతిరోజు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, సమీక్షించాలి. 112 కాల్స్ పై దృష్టి సారించాలి. ఉమెన్ సేఫ్టీ యాప్ కాల్స్ వచ్చిన వెంటనే స్పందించాలి. మహిళా విశ్రాంతి సముదాయాలు, హాస్టల్స్, కాలేజీల వద్ద సీసీటీవీలో నిఘాతో పాటు భద్రత పెంచాలి. బేసిక్ పోలీసింగ్, విసిబుల్ పోలీసింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం, మత్తు పదార్ధాలు సేవించు వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని గ్రేవ్ కేసులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జ్ షీట్లు వేసి కోర్టులో దాఖలు చేయాలన్నారు. ఎస్సి,ఎస్టి, మహిళా సంబందింత కేసులలో పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రాపర్టీ కేసులలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, పాత నేరస్థలు, కొత్త వ్యక్తుల కదలికలు పై నిఘా పెట్టి కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబందించిన ఫిర్యాదులపై తక్షణమే స్పదించి, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి కేసులో ఏదో ఒక చిన్న ఆధారం ఉంటుంది. అదే మనకు ఆయుధం. చిన్న ఆధారం ఉంటే చాలు ఎంతటి కేసునైనా ఛేదించవచ్చునన్నారు. బేసిక్ పోలీసింగ్ చాలా అవసరం. త్వరలో దీపావళి పండుగ, కార్తీక మాసం ఉత్సవాలు ఉన్నాయి. వాటిపై ముందస్తు జాగ్రత్తగా ఇప్పటి నుండే తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. విచారణలో ఉన్న కేసులను, పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి, వాటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేసులలో ముద్దాయిలపై వెంటనే షీట్స్ తెరిచి, ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ పరిధిలో ఎక్కువ నేరములకు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై హిస్టరీ షీట్ ఓపెన్ చేయాలనీ, రౌడీ షీటర్లపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలని.. కేడీలు, డి.సి.లు, బి.సి.లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి ప్రతి వారం యస్.పి కార్యాలయానికి నివేదిక, వారి నమోదు పట్టిక పంపాలని సూచించారు. తరచూ దొంగతనాలు జరిగే లేదా గంజాయి దొరికే హాట్ స్పాట్ ప్రాంతాలలో తగిన బీట్లు, పికెట్స్, లర్కింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరువుగా బీట్ చెక్ చేసుకుని సిబ్బందికి సూచనలు ఇవ్వాలని, అలాగే దొంగతనాలను అరికట్టాలని, సేవల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి సవాళ్ళనైనా ఎదుర్కొనేందుకు సిబ్బంది, అధికారులు సిద్ధంగా ఉండాలని, మిస్సింగ్ కేసులు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకుని, పరిష్కరించదగిన కేసులను లోక్అదాలత్ ద్వారా పరిష్క రించే చర్యలు తీసుకోవాలన్నారు. తరచుగా కళాశాల/ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళా సంబంధిత నేరాలు, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ వంటి విషయాలపై అవగాహన సదస్సులు, వారితో ర్యాలీ లు నిర్వహించి ప్రతి పాఠశాల, కళాశాలలో స్థానిక ఎస్.హెచ్.ఓ మొబైల్ నెంబర్, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8099999977, డైల్ 112, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 1091ల వివరాలు నోటీసు బోర్డులో ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక ప్రత్యేక పబ్లిక్ సేఫ్టీ టీం ఏర్పాటు చేసి, వారి ద్వారా ప్రజలను చైతన్యపరిచి అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలు, హాస్టల్, రెస్టారెంట్లు, పాఠశాల, కళాశాలలు వంటి ముఖ్యమైన ప్రదేశాల యందు వారిచేత సీసీ కెమెరాలను ఇన్స్టాల్ చేయించాలి, వాటిని మైంటైన్ చేసే లాగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐలు, సిఐలు గ్రామాల్లో సందర్శించి క్షేత్రస్థాయిలో స్వయంగా ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమై ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాలు పై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా సరిహద్దుల వద్ద సమీకృత చెక్పోస్టులను బలోపేతం చేసి సీసీ కెమెరాలును, సాయుధ, స్థానిక పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్ట పరిచి, నిరంతరం వాహనాల తనిఖీలు ముమ్మరం చేసి గంజాయి, ఇసుక, ఎర్ర చందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, నాగభూషణ రావు నేర విభాగం, రామకృష్ణ తిరుమల, శ్రీనివాసరావు సాయుధ దళం, డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గుడిపాల ఎస్సై రామ్మోహన్ వివరాల మేరకు మండలంలోని పసుమంద ఎస్టీ కాలనీలో తమిళనాడు రాష్ట్రం, సేర్నాడు కూట్ రోడ్ కు చెందిన కార్తీక్ తన అత్తగారి ఇంటి వద్దనే ఉండి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. శుక్రవారం రోజు మాదిరిగానే ట్రాక్టర్ నడుపు తుండగా మధ్యాహ్నం సుమారు 2 గంటల ప్రాంతంలో ట్రాక్టర్ అదుపుతప్పి తనపై పడడంతో కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ యజమాని మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్య నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య నాయుడు మాట్లాడుతూ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, పూర్తి ఇంచార్జిలు, పార్టీ అనుసంద విభాగ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు.

## రాహుకాల అభిషేకంలో పాల్గొన్న భక్తులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్దంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా అష్టమి పూజలు

**నగరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగరి పట్టణం లో వెలసియున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయములో వైభవంగా అష్టమి పూజలు నిర్వహించారు ప్రతినెల విశేష అష్టమి నందు స్వామివారికి ప్రత్యేక అభిషేక అర్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వామివారికి నేడు పాలు. పెరుగు, పంచామృతం, కొబ్బరి నీరు, చందనం, పన్నీరు, విభూది,సుగంధ ద్రవ్యములతో ప్రత్యేక అభిషేక అర్చనలు జరిగాయి, అనంతరం స్వామివారికి పట్టు వస్త్రముతో అలంకరించి, వడమాల పుష్పమాలతో అలంకరించి భక్తులను ఆకట్టు కున్నాయి. విచ్చేసిన భక్తులందరికీ వివిధ రకములైన ప్రసాదములు ఆలయ నిర్వాహకులు పంపిణీ చేశారు. రాబోవు కార్తీక నెలలో జరుగు విశేష మహా అష్టమి నవంబర్ నెల 23వ తేదీ జరుగు "మహా కాల అష్టమి యాగము" నందు భక్తులు పాల్గొని శ్రీ భైరవ స్వామి ఆశీస్సులు పొందాలని ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్ స్వామీ భక్తులకు వివరించారు.



## మనోధైర్యంతో క్యాన్సర్‌ను నిర్మూలించొచ్చు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆత్మవిశ్వాసం, మనోధైర్యంతో క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించవచ్చని పంచాయతీ సెక్రటరీ లావణ్య స్పష్టం చేశారు. రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్.వెంకటరత్నం సూచనల మేరకు కార్పొరేషన్ పరిధిలోని యానాది కాలనీ ప్రభుత్వ హాస్పిటల్‌లో మారుతీ నగర్ రాస్ క్లస్టర్ పరిధిలో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతీ సెక్రెటరీ లావణ్య విచ్చేసి మాట్లాడారు. మహిళల కోసం రాస్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. క్యాన్సర్ బారిన పడ్డారన్న సంగతి తెలియగానే చాలామంది గుండె నిబ్బరాన్ని కోల్పోతారు. క్యాన్సర్ కంటే వారిని భయమే మానసికంగా కుంగదీసి చంపేస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధి సోకినవారికి జీవితం మీద ఆశలు కల్పించే విధంగా వారిలో మనోధైర్యాన్ని నింపే విధంగా రాస్ కృషి చేస్తుంది తెలిపారు. 50 శాతం మందుల వల్ల నయం అవుతాయి, మరో 50 శాతం సంకల్పబలం వల్లే సాధ్యమవుతుంది అని తెలిపారు. అనంతరం టాటా ట్రస్ట్ క్యాంపు కో ఆర్డినేటర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల మందిని బలికొంటున్నారు. క్యాన్సర్ ప్రాణాలను హరించే ప్రాణాంతకర వ్యాదే కానీ ప్రాథమిక దశలో గుర్తిస్తే ఈ మహమ్మారిని జయించవచ్చు అని తెలిపారు. అనంతరం 150 మందికి బిపి, షుగర్, హెపటైటిస్, క్యాన్సర్ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ఆసుపత్రి సిబ్బందితో పాటు నాగేశ్వర్, బాలాజీ, జ్యోతి క్లస్టర్ లీడర్లు సుబవల్లిత, వెంకటలక్ష్మి, దేవకి, లక్ష్మీ, దుర్గ పాల్గొన్నారు.

